IJCRT.ORG ISSN : 2320-2882
INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)
An International Open Access, Peer-reviewed, Refereed Journal

# ఉత్తరాంధ్ర మాండలికం - వర్ణ విజ్ఞానం

**Ms. Gedela Mohini, Ph.D. Research student,**
**Department of Telugu, University of Hyderabad, Hydrerabad- 500046, TS. India.**

## 1. ఉపోద్ఘాతం

ఉత్తరాంధ్ర వ్యవహార భాషాస్వరూపాన్ని విన్నప్పుడు/చదివినప్పుడు సార్వత్రిక స్వరూపానికి భిన్నంగా ఉన్నట్లు కనిపిస్తుంది. పరిశీలనాదృష్టితో పరిగణించినపుడు ఇందులోని వైవిధ్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇది తెలుగుభాషకున్న మాండలికంగా గుర్తించాలా లేక ప్రమాణభాషకు దూరంగా ఉన్న భాష అవుతుందా అని సూక్ష్మ పరిశీలన చేసి చూసినపుడు ఈ ప్రాంత భాషలోని వర్ణవిజ్ఞానం, పదాంశవిజ్ఞానం, వాక్యవిజ్ఞానం, పద, పదబంధ స్థితి ప్రతి అంశంలోనూ తనదైన ముద్రను ప్రత్యేకంగా కనబరుస్తుంది. అలాగని సార్వత్రిక రూపాలు లేవా అంటే అవీ కనపడుతున్నాయి. కానీ అవి ఎక్కువభాగం రూపాంతరం చెంది కనపడుతున్నాయి. ఈ దృష్టితో ఉత్తరాంధ్ర మాండలికంలోని వర్ణసంబంధ అంశాలను భాషాశాస్త్ర రీత్యా పరిశీలించడమైంది. ఉత్తరాంధ్ర ప్రాంత వ్యవహార ప్రయోగంలోని పదాలలోనూ ప్రత్యయాలలోనూ ఉన్న వర్ణ సంబంధ వైవిధ్యాన్ని ప్రమాణభాషతో పోల్చి చూడడం జరిగింది.

ఏ భాషైనా పూర్తిగా ప్రమాణత్వం కలిగి ఉండదు. ప్రతి భాషలోనూ అనునిత్య సంబంధాలు కొరవడడం, రాకపోకలకున్న అవాంతరాలు, వాతావరణంలోని వైవిధ్యం, చారిత్రకంగా ఉన్న ప్రాంతీయతలవల్ల మాండలికం ఏర్పడుతుందని పూర్వపరిశోధకులు తెలియజేశారు. చారిత్రక, భౌగోళిక, సాంఘిక స్థితిగతులనుబట్టి భాషలో మార్పులు సంభవిస్తూఉంటాయనీ భాషాధ్యయనాలు తెలియజేశాయి. కానీ ప్రపంచీకరణ నేపథ్యంలో నేడు ప్రతిప్రదేశమూ ప్రపంచకుగ్రామంగా మారినప్పటికీ భాషలో రావలసినంత ఉన్నతత్వం ప్రాంతీయంగా కనపడడంలేదు. నేటికీ మాండలికం మెండుగా ఉంది.

ఈ దృష్టితోనే ఈ వ్యాసాన్ని రాయాలని సంకల్పించాను. ఉత్తరాంధ్ర ప్రాంత రచయితలు తమ ప్రాంతీయతను తమ వ్యవహార భాషలోనే చొప్పించి కథలు రాశారు. ఆ కథలనే ఈ వ్యాసానికి మూలకంగా గ్రహించాను. ప్రస్తుతం వ్యాసంలోని అంశం విరియాల లక్ష్మీపతి, చాగంటి తులసి గారు సంపాదకత్వం వహించి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారిచే 2014 లో ముద్రించబడిన '***ఉత్తరాంధ్ర కథలు***' అనే సంపుటికి మాత్రమే పరిమితమవుతుంది.

భాషలో ధ్వనిపరిణామం జరిగినపుడు పదాలలోని వర్ణనిర్మాణంలో మార్పులు సంభవిస్తుంటాయి. అవి పదంలోని పదాది పదమధ్య పదాంతవర్ణాలలో దేనిలోనైనా జరగవచ్చు. పదంలోని వర్ణం పోవడమో, కొత్తవర్ణం వచ్చి చేరడమో జరుగుతుంది. ప్రమాణభాషకు చెందిన ఒక పదంలోని రెండువర్ణాలు ఒక వర్ణంగా మారడాన్ని వర్ణమేళనం అనీ, అలాగే ప్రమాణభాషలోని ఒక పదంలోని ఒక వర్ణం మరో వర్ణంగా మారడాన్ని వర్ణవిదళనం అనీ అంటారు ఇలా పదాలలోని వర్ణాలలో నియతంగా జరిగే మార్పువల్ల జరిగే ధ్వనిపరిణామాన్ని వర్ణపరిణామం అంటారు. ఉత్తరాంధ్ర వ్యవహారభాషలో జరిగిన ధ్వని పరిణామాన్ని పరిశీలించినపుడు 15 రకాల ధ్వని మార్పులు లభించాయి.

ఉత్తరాంధ్ర కథల్లో సాధ్యమైనంతవరకు ఆ ప్రాంతానికే పరిమితమైన వాడుక తెలుగు మాటలకు ప్రాధాన్యత కన్పిస్తుంది. మొత్తం పదాలలో కన్పిస్తున్న వర్ణాలను, వర్ణవ్యాప్తినీ, ధ్వనిమార్పులనీ ఇందులో పరిశీలించి చూడడం జరిగింది.

వర్ణాలు భాష వినియోగ ప్రదేశాన్నిగానీ వ్యవహార స్వరూపంతో రచించిన సాహిత్యాన్ని గానీ క్షేత్రంగా పరిగణించినపుడు ఆ క్షేత్రంలో వినియోగించే వ్యవహార స్వరూపంలో అచ్చులను హల్లులను మొదటగా గుర్తించడం ఉంటుంది. ఉత్తరాంధ్ర కవులు రాసిన మాందలిక కథలను ఇక్కడ పరిశీలనకు క్షేత్రంగా పరిగణించడం జరిగింది. వీటిని పరిశీలించినపుడు ఉత్తరాంధ్ర కథలలో మాండలికంతో రాసినవి ఎంచుకుని చూసినపుడు తెలుగులో 10 అచ్చులు 31 హల్లులు కన్పించాయి. అవి-

అచ్చులు: అ ఆ, ఇ ఈ, ఉ ఊ, ఎ ఏ, ఒ ఓ, ఐ ఔ

హల్లులు: క, ఖ, గ, ఘ, చ,ఛ, జ, ఝ, ట, ఠ, డ, ణ, త, ద, ధ, న, ప, ఫ, బ, భ, మ, య, ర, ల, వ, శ, ష, స, హ, ళ, ఱ

వర్ణవ్యాప్తి పరిశీలనకై అచ్చుల్లోను హల్లుల్లోను జరిగిన వర్ణవ్యాప్తిని పరిశీలించదం జరిగింది. పదాదిలోనూ పదమధ్యలోను పదాంతంలోనూ ప్రతివర్ణం పొందిన మార్పులను పరిశీలించడం జరిగింది. అలాగే సంయుక్తాలలోను, ద్విత్వాలలోను జరిగిన వర్ణ మార్పులనుకూడా పరిశీలించడం జరిగింది.

**2. ధ్వనిమార్పులు**

**A. అచ్చుల్లో జరిగిన ధ్వని మార్పులు :**

**పదాది**

| | | | |
|---|---|---|---|
| అ- > ఎ:- | అబ్బే | > | ఎబ్బే(కొక్కో:578) |
| ఆ- > అ:- | ఆశ్రమం | > | అశ్మిరమం(శకటిక:262) |
| ఎ- > ఒ:- | ఎవరూ | > | ఒవులూ(శకటిక:264) |

**పదమధ్య**

| | | | |
|---|---|---|---|
| -అ- > ఆ :- | తిరగబడిపోయారా | > | తిరాబడిపోగ్స్త్రా(మునిగి:364) |
| -ఆ- > ఎ :- | మొక్కాను | > | మొక్కెన్ను(వారసత్వం:39) |
| -ఇ- > ఉ:- | నించున్నాయి | > | నుంచన్నాయి(హిందూ:52) |
| -ఈ- > ఇ:- | ఇడ్లీలు | > | యిడ్డిన్లు(మునిగి:366) |
| -ఉ- > అ:- | నేర్పుతున్నావు | > | నేరపతన్నావు(కచట:687) |

-ఎ- > అ :- చెప్పి > సప్పి(మునిగి:366)

-ఏ- > ఆ:- ఎందుచేత > ఎంచాత(చలి:479)

-ఐ- > ఏ:- తూర్పువైపు > తూరుపువేపు(రేవు:547)

-ఒ- > ఉ :- పొగాకు > పుగాకు(కల్ప:659)

-ఉ- > ఊ :- బాగులు > బాగులూ(ఆవిడ:377)

-ఏ- > ఈ:- ఔనొదినా > ఔనొదినీ(సెగ:808)

-ఓ- > అ :- అడవిలో > అడవిల(గోర:979)

**B. హల్లుల్లో జరిగిన ధ్వనిమార్పులు:**

**పదాది**

ఘ్- > గ్ :- ఘనంగ > గనంగ(కథా:528)

చ్- > స్ :- చట్టాలూ > సట్టాలూ(ఏటి:276)

ప- >ø :- పట్టుకురారాదూ > అట్టుకురారాదూ(శకటిక:268)

ల్- > న్ :- లాగేసుకున్నారు > నాగేసుకున్నారు(మునిగి:365)

వ్- > ø :- విరోదం > ఇరోదం(పొగచూరిన:82)

శ్- > స :- శంకులసమరమూ > సంకుల సమరమూ(వీరుడు:140)

ష్- > స్ :- షుగరుపేట్రీల > సుగరు పేట్రీల(సెగ:804)

స్- > చ్ :- సరదా > చరదా(దివాణం:211)

హ్- > ø:- హాయిగా > ఆయిగా(జిగీష:216)

**పదమధ్య**

-క్- > ఖ్ :- వొక్కమాటు > వొఖ్ఖమాటు (గెరిల్లా:8)

-గ్- > వ్ :- రాగములు > రావములు(జిగీష:213)

-ఘ్- > గ్ :- మాఘమాసంలో > మాగమాసంలో(ఏలయి:571)

-చ్- > శ్ :- ఆలోచనలు > ఆలోశనలు(ఏటి:277)

-జ్- > య్ :- భోజనం > బోయినం(మునిగి:372)

-ట్- > న్:- సంపటానికి > సంపీనానికి(వీరుడు:140)

-ట్- > త్:- రమ్మంటున్నాడు > రమ్మంతన్నాడు (ఏలయి:576)

-డ్- > ట్ భూమన్నదేలేకుండాపోతే > బూఁవన్నదేనేకంటాపోతే(మునిగి:364)

-ణ్- > న్ :- కరుణించాల > కరునించాల(దివాణం:211)

-త్- > ద్ :- నాకొంప తీసినారు > నాకొంప దీసినారు(దివాణం:211)

-ధ్- > ద్ :- శపథం > శబదం(ఏటి:275)

-న్- > డ్:- మనిషిని > మడిసిని(పంజ:300)

-న్- > ద్ :- పనికి మాలినవాడేనా > పదుగు మాల్నోడేన(మునిగి:369)

-ప్- > బ్ :- కలగాపులగం > కలగాబులగం(దివాణం:211)

-బ్- > మ్ :- వుడుకుబోతుతనం > వుడుకుమోత్తనం(తిరిగి:387)

-భ్- > ప్ :- అభిమానాలు > అపిమానాలు(మునిగి:367)

-మ్- > య్ కోమటికాడ > కోయిటాడికాడ(వారసత్వం:38)

-మ్- > వ్ కంటసమైపోయాను > కంటసవైపోనాను(శకటిక:267)

-య్- > న్ :- పోయాడు > పోనాడు(జిగీష:222)

-ల్- > న్ :- కునికేయలేదు > కునికేయనేదు(ఒలమ్మో:157)

-వ్- > గ్ :- చదువులకి > సదువులకి > సదుగులికి(కొత్త:125)

-శ్- > చ్ :- వేరుశనగ > ఏరుచనగ(దివాణం:207)

-ష్- > స్ :- మనుషులు > మనుసులు(మునిగి:363)

-స్- > చ్ :- మాంసం > మాంచం (దివాణం:207)

-ళ్ -> డ్ :- వెళతాను > వెడతాను(పసిడి:280)

-హ్- > వ్ :- ముహూర్తం > ముహూర్తం(జిగీష:217)

**పదాంత**

-హ్ > ø :- సలహా > సలా(కల్ప:660)

**3. సంయుక్తాలలో మార్పులు**

**A. సంయుక్తం వేరు సంయుక్తంగా మారినవి**

ఆజ్ఞాపించడము > ఆగ్న్యాపించడవూ(గెరిల్లా:8)

జ్ఞానం > గ్న్యానం(గెరిల్లా:9)

లక్ష్మి > లస్మి(లక్ష్మి:92)

కలెక్టరాఫీస్ > కలెట్రాఫీస్(లక్ష్మి:95)

పరకలూడ్చుకొని > పరకలూర్చుకొని(వార:38)

కృష్ణపరమాత్ముడు > కిష్టపరవాత్ముడు(మునిగి:364)

పిడకలుసర్దుకొని > పిడకల్సర్చుకొని(మునిగి:368)

వుద్యోగం > వుజ్యోగం(సెగ:804)

**B. సంయుక్తం ద్విత్వంగా మారినవి**

శుభ్రంలేదు > సుబ్బరంనేదు(వారసత్వం:39)

రక్షిస్తే > రచ్చిత్తే(పొగచూరిన:80)

మంచమేస్తాను > మంచమేత్తాను(పొగచూరిన:81)

సత్యం > సత్తెం(పొగచూరిన:84)

అన్యాయం > అన్నేయం(కొత్త:126)

సంబంధం > సమ్మందం(కథా:531)

**C. ద్విత్వం సంయుక్తంగా మారినవి**

పుచ్చుకోలేదు > పుస్చుకోలేదు(లక్ష్మి:92)

రెండు ముద్దలఅంబలి > రెండుముద్లంబలి(మునిగి:371)

నిచ్చేన > నిచ్కెన(వానా:714)

**D. సంయుక్తం అసంయుక్తంగా మారినవి**

అయ్యాక > అయాక(అఖిలాంధ్ర:27)

ప్రకారం > పెకారం(కొత్త:128)

స్మశానం > సొశానం(ఒలమ్మో:160)

క్షణం > చెణం(జిగీష:216)

**E. అసంయుక్తం సంయుక్తంగా మారినవి**

అభిమానం > అప్మానం (అల్పపీడనం:922)

కాయవలసి > కాయాల్సి(కచట:688)

ఎలా కుదురుతుంది చెప్పవా > ఎనాకుదార్తాది సెప్కే(మునిగి:369)

ఆపరేషను > ఆప్రేషను(తిలా:789)

**F. అసంయుక్తం ద్విత్వంగా మారినవి**

కాసేపు > కాస్సేపు(పూల:340)

అలోపతి వైద్యం > అల్లోపతి వైద్యం(నెమళ్ల:427)

సరేలేవోయ్ > స్సరేలేవోస్(కొక్కొ:580)

తుడిచి > తుడిస్సి(పా:765)

పరాకులు > పర్రాకులు(కొత్త:875)

## 4.ధ్వని సూత్రాలు

### 4.1 వర్ణ సమీకరణం

ఒక వర్ణం దాని పక్కనున్న వర్ణం ఉచ్చారణకు అనుగుణంగా మారితే దాన్ని వర్ణసమీకరణం అంటారు. సాధారణంగా వర్ణ సంయుక్తత వర్ణసమీకరణానికి దారితీస్తుంది. ఇందుకు త్వరితోచ్చారణలో ఉచ్చారణా సౌలభ్యమే కారణం. ఒక వర్ణాన్ని ఉచ్చరించేటప్పుడు ఉండే అవయవ స్థానాన్ని మార్చి ఆ ప్రక్కనుండే వర్ణాన్ని ఉచ్చరించే స్థానంలో ఉచ్చరిస్తే అది వర్ణ సమీకరణం అవుతుంది. వర్ణ సమీకరణం రెండు రకాలుగా ఉంటుంది. ఒక వర్ణం పక్కనున్న వర్ణంతో పూర్తిగా సమానంగా మారితే దాన్ని పూర్ణ సమీకరణం (Total Assimilation) అంటారు. ఒక వర్ణం కొంతవరకే పక్క వర్ణానికి అనుగుణంగా మారితే దాన్ని పాక్షిక సమీకరణం(Partial Assimilation) అంటారు. పూర్ణ సమీకరణం మూడు రకాలు 1.పూర్వముఖ వర్ణసమీకరణం 2. పరముఖ వర్ణసమీకరణం 3. పరస్పర వర్ణసమీకరణం

#### 4.1.1 పూర్వముఖ వర్ణసమీకరణం(Progressive Assimilation)

ఒక పదంలో పూర్వవర్ణం పురోగమించి తర్వాత వర్ణాన్ని తనలాగా మార్చుకొన్నట్లయితే దాన్ని పూర్వముఖ వర్ణసమీకరణం లేదా పరవర్ణసమీకరణం అంటారు. ఒక వర్ణం దాని ముందున్న వర్ణానికి అనుగుణంగా మారడం లేదా పూర్వవర్ణంతో పరవర్ణం సమీకరించడం.

పత్యానికి > పత్తేనికి(వారసత్వం:38)

మధ్యాహ్నం > మద్దేన్నం(జంక్షనులో:43)

పోన్లేరా > పొన్నేరా(జంక్షనులో:49)

చూడటం > చూడ్డం(హిందూ:53)

#### 4.1.2 పరముఖ వర్ణసమీకరణం(Regressive Assimilation)

ఒక పదంలో పరవర్ణం తిరోగమించి ముందున్న వర్ణాన్ని తనలాగ మార్చుకున్నట్లయితే దాన్ని పరముఖ వర్ణసమీకరణం లేదా పూర్వవర్ణసమీకరణం అంటారు. ఒక వర్ణం దాని తర్వాత వర్ణానికి అనుగుణంగా మారడం లేదా పరవర్ణంతో పూర్వవర్ణం సమీకరించడం.

బతక+ గలడు > బతగ్గలడు(పొగచూరిన:81)

తిరగ + కు > తిరక్కు(కసి:151)

అలాగ + కాదురా > అలాక్కాదురా(హేట్స్:329)

పోకు + గా > పోగ్గా(రేవు:552)

బతక + గలిగింది > బతగ్గలిగింది(రిక్షా: 603)

**4.1.3 పరస్పర వర్ణసమీకరణం (Reciprocal Assimilation)**

పూర్వవర్ణం పరవర్ణాన్ని, పరవర్ణం పూర్వవర్ణాన్ని పరస్పరంఒకదానినొకటి ప్రభావితం చేసి పూర్వవర్ణ లక్షణమొకటి పరవర్ణానికి, పరవర్ణ లక్షణమొకటి పూర్వవర్ణానికి వచ్చినట్లయితే దానిని పరస్పర వర్ణసమీకరణం అంటారు.

| | | |
|---|---|---|
| బుల్లోడిని | > | బుల్లాణ్ణి (గెరిల్లా:10) |
| నాయుడిని | > | నాయుణ్ణి(వారసత్వం:38) |
| పురుడులు | > | పురుళ్ళు(జంక్షనులో:44) |
| మెడలో | > | మెళ్ళో(జంక్షనులో:48) |
| మనవడులు | > | మనవళ్ళు(లక్ష్మి:88) |
| గూడులు | > | గూళ్ళు(దివాణం:210) |

**4.2 వర్ణవ్యత్యయం(Metathesis)**

ఉచ్చారణలోని తత్తరపాటు వల్లగాని, మరే ఇతర కారణం చేతగాని ఒక పదంలోని వర్ణాలు ముందు వెనుకలుగా తారుమారు కావటాన్ని వర్ణవ్యత్యయం అంటారు. ఒక మాటలో రెండు ధ్వనులు పరస్పరం స్థానం మార్చుకోవడం. దీనిని అక్షర విపర్యయం, స్థాన పరివర్తనం అని కూడా అంటారు. ఉచ్చారణలో పదంలోని వర్ణాలు పరస్పరం స్థానచలనం చెందడాన్ని వర్ణవ్యత్యయం అంటారు.

| | | |
|---|---|---|
| సింహాచలం | > | సివంచలం(శకటిక:264) |
| సంభరం | > | సంరంభం(కథా:529) |
| కత్తెరతో | > | కరెత్తరతో(కొక్కొ:579) |

**4.3 వర్ణాధిక్యం(Epenthesis)**

ఒక అక్షరాన్నిగాని, ఒక వర్ణాన్నిగాని పదమధ్యంలోగానీ, అంతంలోకానీ చేర్చి అభివృద్ధి కావించటం. ఒక అక్షరం అధికంగా వచ్చి చేరితే దాన్ని 'వర్ణాధిక్యం' అని పిలుస్తారు.

| | | |
|---|---|---|
| డాబుచేస్నేన్రా | > | డాబుచేయిస్నేన్రా(లక్ష్మి:96) |
| తన్నీడం | > | తన్నీడటం(మునిగి:372) |
| నాడ్జీలు | > | నాడ్జింగులు(ఎ టీచర్స్:469) |
| పారిరండి | > | పాఱ్రాయండి(పెద్దోళ్ళు: 866) |
| పోరాటం | > | పోరాటకం(గోర:981) |

**4.4 స్వరభక్తి(Anaptyxis)**

సంయుక్త వర్ణాల మధ్యలో స్వరాన్ని చేర్చి సంయుక్తతను విడగొట్టడం లేదా ఉచ్చారణ క్లేశాన్ని తొలగించడం స్వరభక్తి. భిన్న హల్లుల మధ్య మరో వర్ణం చేరడం. దీనినే ప్రాచీన కాలంలో విప్రకర్ష అని పిలిచేవారు. సంస్కృత పదాలు తెలుగులో తద్భవాలుగా చేరేటప్పుడు ఈ మార్పు విశేషంగా కనిపిస్తుంది.

| | | |
|---|---|---|
| స్వర్గానికే | > | సొరగానికే(కదిలే బొమ్మలు:73) |
| కర్మం | > | కరమం(పొగచూరిన:80) |
| ఆయుర్దాయం | > | ఆయురుదాయం(పొగచూరిన:80) |
| మూర్ఖత్వం | > | మూరకత్వం(పొగచూరిన:84) |
| రక్తం | > | రకతం(వీరుడు:139) |
| రాత్రికి | > | రేతిరికి(ఒలమ్మో:159) |
| ధర్మదాతలు | > | దరమదాతలు(ఒలమ్మో:162) |

**4.5 అజాదిత్వం(Prothesis)**

ఉచ్చరించడానికి కష్టమైన అక్షరాలు పదాదిన ఉన్నపుడు దానిముందు ఒక అచ్చు చేర్చి ఉచ్చరించడం. పదంలోని హల్లులకు ముందు ఉచ్చారణలో అచ్చుచేరడం. ఇది కూడా ఒక రకమైన స్వరభక్తి.

| | | |
|---|---|---|
| స్కూలు | > | ఇసుకూలు(ఏలయి:574) |
| యూనివర్సిటీ | > | ఇనేవరిసిటీ(వాల్తే:885) |

**4.6 వర్ణ లోపం(Phonemic Loss)**

వర్ణలోపం కొన్ని పరిసరాల్లోగానీ, అన్ని పరిసరాల్లోగానీ జరగవచ్చు. వర్ణలోపం మూడు రకాలుగా ఉంటుంది. కేవలం అచ్చు లోపించడం(స్వరలోపం/ స్వరనాశం/ అజ్లోపం). కేవలం హల్లు లోపించడం(హల్లోపం). పూర్తి అక్షరం లోపించడం(అక్షర లోపం).

**4.6.1 స్వరనాశం(Syncopation)**

పదంలో ఊనిక లేక స్వరం లోపిస్తుంది. ఉచ్చారణ వేగాన్ని సాధించే సమయంలో జరిగే లోపం.

**A. పదమధ్య స్వరలోపం(Syncope)**

| | | |
|---|---|---|
| తోడుకొని | > | తోడ్కొని(అఖిలాంధ్ర:26) |
| తెలువదు | > | తెల్వు(వారసత్వం:39) |
| గోడలు నేవు | > | గోడల్నెవు(కదిలే బొమ్మలు: 70) |
| చిక్కటినీడ | > | సిక్కడ్నీడ(కదిలే బొమ్మలు: 70) |
| పిన్నలని | > | పిన్నల్ని(బొజ్జమ్మ:33) |
| సరాలున | > | సరాల్న(కదిలే బొమ్మలు: 71 ) |

**B. పదాంత స్వరలోపం(Apo cope)**

సిరిగిపోతాయి > సిరిగిపోతాయ్(వీరుడు:138)

నీళ్ళుగారిపోతావు > నీళ్ళుగారిపోతావ్(ఒలమ్మో:154)

డబ్బుపడేయి > డబ్బుపడేయ్(పూల:335)

ఏమోయి > ఏమోయ్(పూల:339)

పోగొట్టుకుంటావు > పోగొట్టుకుంటావ్(పూల:339)

ఎందుకోయి > ఎందుకోయ్(ఎ టీచర్స్:468)

**4.6.2 హల్లోపం**

**A. పదాది హల్లోపం(Loss of the word initial consonant)**

వీధి గోల > ఈది గోల(జంక్షనులో:42)

విరోదం > ఇరోదం(పొగచూరిన:82)

వాళ్ళని > ఆల్లని(పొగచూరిన:82)

వెన్ను > ఎన్ను(శకటిక:259)

**B. పదమధ్య హల్లోపం**

బ్రాహ్మణులు > బాపనోళ్ళు(పొగచూరిన:81)

సీకటిపడితే > సీకటడితే(ఒలమ్మో:156)

బొబ్బలుపెడతావూ > బొబ్బలెడతావూ(శకటిక:265)

పాలుపోసి > పాలోసి(శకటిక:268)

**4.6.3 అక్షర లోపం(Haplology)**

అమావాస్య > అమాస (వారసత్వం:38)

కావలసి వస్తే > కావలిస్తే(హిందూ:56)

అంతదాక > అందాక(రిక్షా: 615)

అవతల > అత్తల (గోర:976)

**4.7 లోపదీర్ఘత(Compensatory Lengthening)**

ఒక పదాన్ని ఉచ్చరించేటపుడు ఒక అక్షరం లోపించినపుడు దాని ముందు వర్ణానికి దీర్ఘం రావడం. ఒక అక్షరం బలహీనమై లోపిస్తే ఆ లోపాన్ని పూర్తిచేయడానికి దాని పూర్వస్వరం దీర్ఘమౌతుంది. తెలుగులో 'ము' వర్ణలోపం తరచుగా కనిపిస్తుంది. ఆధునిక తెలుగుభాషలో ముపర్ణలోపం తత్పూర్వ స్వరానికి దీర్ఘం రావడం విరివిగా కనబడుతుంది. ఇది బహువచన ప్రత్యయం ముందు ఎక్కువగా జరుగుతుంది.

మహారాజు > మారాజు(శకటిక:263)

మహారాణి > మారాని(శకటిక:263)

తిరుగుతున్నట్టనిపిస్తున్నాది > తిరాతన్నట్టనిపిస్తున్నాది(మునిగి:363)

సెరువుగట్ల మీద > సెరూగట్ల మీద(మునిగి:363)

తిరగబడిపోర్లన్దా > తిరాబడిపోర్లన్దా(మునిగి:364)

అన్నములు > అన్నాలు(మునిగి:367)

**4.8 వర్ణవినిమయం**

ఒక వర్ణము వేరొకవర్ణంగా మారడం లేదా ఒక వర్ణం స్థానంలో వేరొక వర్ణాన్ని వినియోగించడం వర్ణవినిమయం అంటారు .

**క > హ** ఒకడు > ఒహడు(గెరిల్లా:14)

**జ్ఞ > గ్య** ఆజ్ఞాపించడవ్వా > ఆగ్యాపించడవ్వా(గెరిల్లా:8)

**చ > స** చూస్తే > సూస్తే(వారసత్వం:37)

**చ> శ** ఆలోచనలు > ఆలోశనలు(ఏటి:277)

**ట > న** సంపటానికి > సంపీనానికి(వీరుడు:140)

**న > డ** అనుమానం > అడమానం(రాజ:169)

**న> ల** కొంపమునిగినట్లు > కొంపములిగినట్లు(పెళ్ళాన్ని:190)

**4.9 ద్విత్వ లోపం**

ఉదాసీనత వల్ల కొన్ని పదాల్లో ద్విత్వలోపం కనిపిస్తుంది.

అయ్యాక > అయాక(అఖిలాంధ్ర:27)

పొయ్యాక > పోయేకా(కదిలే బొమ్మలు:75)

మూన్నాళ్ళ కిందట > మూనాల కిందట(దివాణం:211)

మూన్నెల్లు > మూనెల్లు(కల్ప:659)

అమ్మెయాలి > అమీయాలి(కచట:686)

ఆళ్ల వ్యాపారం > ఆల యాపారం(దొమ్మీ:959)

**4.10 ద్విత్వ కల్పనము(Gemination)**

లేని ద్విత్వాన్ని కల్పించటం కొన్నిచోట్ల కనిపిస్తుంది. ఒక హల్లును ఉచ్చరించే కాలాన్ని కొంచెం పొడిగించేటప్పుడు ఆ హల్లుకు ద్విత్వం వస్తుంది

| | | |
|---|---|---|
| వడ్డాణం | > | వడ్డాణ్ణం(గెరిల్లా:7) |
| మొక్కాను | > | మొక్కెన్ను(వారసత్వం:39) |
| తెచ్చేను | > | తెచ్చేన్ను(వారసత్వం:39) |
| అలాగే | > | అలాగ్గే(లక్ష్మి:87) |
| సావరే | > | సవ్వరే(ఒలమ్మో:154) |
| మటుకు | > | మట్టుకు(దోమల:310) |
| మనూర్నే | > | మన్నూర్నే(కథా:526) |
| తుడిసి | > | తుడిస్సి(పా:765) |
| బేంకిలేసి | > | బేంకీలేస్సి(సెగ:811) |
| పదకొండు | > | పద్దకొండు(గోర:976) |

**4.11 నాదత (Voicing)**

శ్వాసాలు నాదాలుగా అనగా క-చ-ట-త-పలు వరుసగా గ-జ-డ-ద-బలుగా మారడం నాదత.

| | | |
|---|---|---|
| తెల్లపోవడం | > | తెల్లబోవడం (కసి:151) |
| కలగాపులగం | > | కలగాబులగం(దివాణం:211) |
| నాకొంప తీసినారు | > | నాకొంప దీసినారు(దివాణం:211) |
| కూడతీసుకుని | > | కూడదీసుకుని(శకటిక:264) |
| కచ్చపోసి | > | కచ్చబోసి(శకటిక:270) |
| ఎరపెట్టి | > | ఎరబెట్టి(శకటిక:267) |
| కనిపిస్తోంది | > | కనిబిస్తోంది(పూల:339) |

**4.12 మహాప్రాణవర్ణాలు అల్పప్రాణాలుగా మారినవి**

ప్రాదేశిక స్వరూపంతో వచ్చిన రచనల భాషాధ్యయనంలో చాలావరకు మహాప్రాణవర్ణాలన్నీ అల్పప్రాణాలుగా మారినవి ఎక్కువగా కన్పిస్తున్నాయి.

| | | |
|---|---|---|
| లాభంలేదు | > | నాబంనేదు(శకటిక:261) |
| భగవంతుడు | > | బగుమంతుడు(శకటిక:270) |
| శబధం | > | శబదం(ఏటి:275) |
| మాఘమాసంలో | > | మాగమాసంలో(ఏలయి:571) |
| మధ్యాహ్నం | > | మద్యాన్నం(తిలా:788) |

### 4.13 అల్పప్రాణ వర్ణాలు మహాప్రాణవర్ణాలు మారినవి

ఉత్తరాంధ్ర ప్రాంతంలో అల్పప్రాణాలు మహాప్రాణాలుగా మారడంలో ఒక్క క్>ఖ్, చ్>ఛ్ మాత్రమే కనపడుతుంది.

అక్కర్లేని > అఖ్ఖర్లేని(గెరిల్లా:7)

వొక్కసారి > వొఖ్ఖసారి(గెరిల్లా:8)

వొక్కమాటు > వొఖ్ఖమాటు (గెరిల్లా:8)

వొక్కరూ > వొఖ్ఖరూ(గెరిల్లా:16)

కాఁవందులు > ఖాఁవందులు(గెరిల్లా:9)

చంపడం > ఛంపేడం(కొక్కొ:578)

చస్తారేటఁరా > ఛస్తారేటఁరా(కొక్కొ:581)

కర్మేటివోయ్ > ఖర్మేటివోయ్(గోర:978)

### 4.14 అనుస్వారగత రూపాలు

చేస్తారుగదా > చేస్తారుగందా(కదిలే బొమ్మలు:75)

మునగ చెట్టు > ములంచెట్టు(పొగచూరిన:83)

ఏకు మేకై నావు గదరా > ఏకు మేకై నావు గందరా(శకటిక:267)

చదువుకున్నావు > సదుంకున్నావు(గోర:985)

### 4.15 ఊష్మ ధ్వనులలో మార్పులు

/శ్/, /ష్/ వర్ణాలన్నీ /స్/ గా మార్పుకు లోనయ్యాయి

శరణమడుగుతానురా > సెరణడుగుతాన్రా(లక్ష్మి:93)

శంకులసమరమూ > సంకులసమరమూ(వీరుడు:140)

శని ఇరగడై పోయింది > సెనిరగడై పోనాది(శకటిక:267)

వేషం > ఏసం(ఏటి:276)

పౌరుషం > పౌరుసం(మునిగి:365)ద్వా

## 5. ముగింపు

ఇలా ఉత్తరాంధ్ర ప్రాంత పదాలు చాలావరకు వర్ణ మార్పులకు గురై అర్థంలో ఏ విధమైన మార్పు లేకుండా ప్రమాణ భాషకు భిన్నంగా ఉన్నాయి. వీటిలో అచ్చుల్లో, హల్లుల్లో, సంయుక్తాల్లో, ద్విత్వాల్లో జరిగిన వర్ణ మార్పులను ధ్వని సూత్రాలతో అన్వయించి చూపడం ద్వార ఉత్తరాంధ్ర భాష ఎలా మార్పులకు గురై ఉందో తెలుస్తుంది. ఇటువంటి పరిశీలనల వల్ల భాషలోని సాధారణీకరణ మార్పులను గుర్తించి ఆ రకమైన పదాలను సార్వత్రిక రూపాలలో భాగం చేయవచ్చు.

## 6. ఉపయుక్త గ్రంథసూచి


1.కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014. ***భాష సమాజం సంస్కృతి.*** హైదరాబాద్: నీలికమల్ పబ్లికేషన్స్.

2.కృష్ణమూర్తి, భద్రిరాజు. 2018. ***తెలుగుభాషాచరిత్ర.*** హైదరాబాద్: పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం ప్రచురణ.

3.రాధాకృష్ణ, బూదరాజు. 2018. ***తెలుగుభాషాస్వరూపం***. హైదరాబాద్ : పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణలు.

4.రాజేశ్వరి, శివుని. 2023. ***ఆధునిక తెలుగు భాషా నిర్మాణం*** . తెలుగు అధ్యయనశాఖ, శ్రీవేంకటేష్వరా విశ్వవిద్యాలయం, తిరుపతి. రెండవముద్రణ

5.మోహన్ రెడ్డి, ఆలేటి.2014. ***బాలవ్యాకరణము (తెలుగు వ్యాఖ్య).*** హైదరాబాదు: ఎమెస్కో ప్రచురణలు. ప్రథమముద్రణ.

6.లక్ష్మీపతి విరియాల, తులసి చాగంటి(సంపాదకులు). 2014. ***ఉత్తరాంధ్ర కథలు.*** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

7.సుబ్రహ్మణ్యం పి.యస్. 2018. ***ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు***. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

8.సుబ్రహ్మణ్యం పి.యస్. 2018. ***ద్రావిడ భాషలు***. . హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.